www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

| సంపుటి : 9 | సంచిక : 306 | శనివారం | 24 ఆగస్టు 2024 | పేజీలు : 04 | వెల ₹5

## అంతా అయిపోయాక హైకోర్టు స్టే..

తెలంగాణ హైకోర్టులో హీరో నాగార్జునకు భారీ ఊరట లభించింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైకోర్టు స్టే విధించింది. కూల్చివేతలు ఆపాలంటూ ఆదేశాలు ఇచ్చిం ది. శనివారం ఉదయం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల తన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను అధికారులు కూల్చివేశారు. భారీ బందో బస్తు మధ్య ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు జరిగాయి. ఈ కూల్చివేతపై సినీ నటుడు నాగార్జున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు లో ఆయన హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. హైడ్రా కూల్చివేత లపై స్టే ఇవ్వాలని నాగార్జున కోరా రు. దీంతో హైకోర్టు ఈ కూల్చివేతల పై స్టే విధించింది.



# హైపిచ్‌లో హైడ్రా...!

### అక్రమ నిర్మాణాల అంతుచూస్తామంటూ అంతకంతకు దూకుడు

- ఖరాఖండిగా రూల్ ఫర్ ఆల్ అంటోన్న రేవంత్ ప్రభుత్వం
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ లలో అక్ర మ నిర్మాణాల జాబితా సిద్ధం
- తాజాగా హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ నేలమట్టం
- పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు మధ్య కూల్చిన హైడ్రా యంత్రాంగం
- చెరువులను కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన భవనాలన్నీ కూల్చేస్తామని హైడ్రా చీఫ్ ఏవీ రంగనాథన్





"హైదరాబాద్ తుమ్మిడి చెరువులో నటుడు నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేతను హైడ్రా అధికారులు ప్రారంభించారు. పెద్ద ఎత్తు న పోలీసు బందోబస్తు నడుమ హై డ్రా రంగంలోకి దిగి కూల్చివేతను నిర్వహిస్తున్నారు. నాగార్జునకు సంబంధించి ఎన్ కన్వెన్షన్ సెంటర్‌పై కొద్ది రోజుల క్రితం హైడ్రాకు ఫిర్యాదు అందింది. దీంతో తుమ్మిడి చెరువు ను ఆక్రమించి మూడు ఎకరాల్లో ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నాగార్జున నిర్మించారని ఫిర్యాదు వచ్చింది. దీంతో విచారణ నిర్వహించిన అధి కారులు అది ఆక్రమిత స్థలంగా తేల్చుకుని పక్కా ఆధారాలతో శని వారం తెల్లవారుజాము నుంచే కూల్చివేతకు ఉపక్రమించారు.

ప్రజా దీవెన, హైదరాబాద్: కొద్ది రోజుల క్రితమే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథన్ అక్రమ నిర్మాణాలపై కీలక ప్రకటన చేశారు. చెరువులను కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన భవ నాలన్నీ కూల్చేస్తామని చెప్పారు. దీంతో మాదాపూర్ లోని తమ్మిడి చెరువును కబ్జా చేసి మూడున్నర ఎకరాల స్థలంలో ఎన్ కన్వెన్షన్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదు అందింది. దీంతో ఇవాళ ఉదయమే ఎన్ కన్వెన్షన్ కూల్చివేతకు అధి కారులు పూనుకున్నారు. ఒకప్పు డు హైదరాబాద్ నగరం చెరువుల తో నిండి ఉండేది. కానీ సిటీ అభివృ ద్ధి పేరుతో నగరంలోని అనేక చెరు వులు కబ్జాలకు గురయ్యాయి. ఈ క్రమంలోనే 44 ఏళ్ళలో

మిగతా 2 లో

### న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్న నాగర్జున...

స్టే ఆర్డర్లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు చేపట్టడం బాధాకరమని నటుడు నాగార్జున పేర్కొన్నారు. హైడ్రా కూల్చివేతల పై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. తమ ప్రతిష్టను కాపాడటం కోసం, కొన్ని వాస్తవాలను తెలిపేందుకు, చట్టాన్ని ఉల్లంఘించి తాము ఎటువంటి చర్యలు చేప ట్టలేదని చెప్పేందుకే ఈ వివరణ ఇస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఆ భూమి పట్టా భూమి అని, ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదన్నారు.కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై కూడా స్టే ఉందని గుర్తు చేశారు. స్పష్టంగా చెప్పా లంటే, కూల్చివేత తప్పుడు సమా చారంతో లేదా చట్ట విరుద్ధంగా జరి గిందని పేర్కొన్నారు. కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసు జారీ చేయలేదన్నారు. కోర్టు తమ కు వ్యతిరేకంగా తీర్పునిస్తే, కూ ల్చివేత తానే నిర్వహించి ఉండే వాడినని వివరించారు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, అక్కడ న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు."



## ఎయిమ్స్‌కు స్థలం కేటాయించండి

- బిబీనగర్ ఎయిమ్స్ అనుబందంగా హైదరాబాద్ లో సెంటర్ ఏర్పా టు
- వైద్య విద్యార్థులకు శిక్షణ కోసం ఈ అదనపు కేంద్రం అవసరం
- రెండు ఎకరాల భూమి కేటాయించాలన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- సీఎం రేవంత్‌కు రాసిన లేఖలో కిషన్ రెడ్డి అప్పీల్



ప్రజా దీవెన, హైదరాబాద్: ఎయి మ్స్ బీబీనగర్ కు అనుబంధంగా హైదరాబాద్ అర్బన్ హెల్త్, ట్రెనిం గ్ సెంటర్ ను ఏర్పాటుకు వీలుగా రెండు ఎకరాల స్థలాన్ని కేటాయిం చాలని కోరుతూ కేంద్ర బొగ్గు, గను ల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. అలా గే తాత్కాలిక సెంటర్ ను నిర్వహిం చేందుకు వెంటనే ఏదైన ప్రభుత్వ భవనాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శని వారం సిఎంకు ఒక లేఖ

మిగతా 2 లో

## స్వదేశంలో ప్రధాని మోదీ

### పోలాండ్, ఉక్రెయిన్ దేశాల్లో పర్య టన ముగించుకొని ఢిల్లీకి చేరిన మోదీ

.. వివరాలు 2లో



## పోటా పోటీ నినాదాలు

### మహిళ కమిషన్ కార్యాలయం వద్ద గందరగోళం

- మహిళా కమిషన్ వద్ద గతంలో ఇచ్చిన వ్యాఖ్యలపై వివరణ
- మహిళా కమిషన్ వద్ద కూడా రాజకీయాలేనా
- వివరణ ఇచ్చేందుకు వస్తే అడ్డు కుంటారా
- కాంగ్రెస్ కు చెందిన మహిళలు ధర్నాలు చేస్తారా
- కమిషన్ కార్యాలయం వద్ద ఘటనలపై కెటిఆర్ అగ్రహం

వ్యవస్థలను గౌరవించి తాను వివరణ ఇచ్చేందుకు మహిళా కమిషన్ వద్దకు వస్తే కాంగ్రెస్ నేతలు దానిని కూడా రాజకీయం చేసే ప్ర యత్నం చేస్తున్నారని మండిపడ్డారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి ఆర్ కమిషన్ ఎదుటే బీఆర్ఎస్ మహిళా నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ లీడర్లు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.





ప్రజా దీవెన, హైదరాబాద్: ఆర్టీసీ బస్సుల్లో మహిళల ప్రయాణంపై చేసిన కామెంట్లపై వివరణ ఇచ్చేందుకు శనివారం కమిషన్ ఎదుట హాజరయ్యారు. చైర్ పర్సన్ కు వివరణ ఇచ్చిన అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ,బిఆర్ఎస్ నేతలపైనా, మహిళలపైనా

మిగతా 2 లో

## క్రికెట్‌కు 'శిఖర్' రిటైర్మెంట్

- 13 ఏళ్ల పాటు స్టార్ క్రికెటర్ గా శిఖర ధావన్
- 117 వన్డేల్లో వీరిద్దరూ కలిసి 5193 పరుగులు
- ఐపిఎల్ లోనూ వీర దూకుడుతో హిట్టర్ గా శిఖర్ సక్సెస్



ప్రజా దీవెన, న్యూఢిల్లీ: భారత స్టార్ బ్యాట్స్ మెన్ శిఖర్ ధావన్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పారు. అంత ర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిం చారు. దేశవాళి క్రికెట్‌కు కూడా వీడ్కోలు పలికారు. గత 13 ఏళ్ల పాటు టీమిండియాకు శిఖర్ ధావన్ ప్రాతినిధ్యం వహించాడు. '13 ఏళ్ల నుంచి

మిగతా 2 లో

